# జిల్లా ఓటర్లు 4,39,100

**ఓటరు తుది జాబితా విడుదల**

**2,19,792 మంది పురుషులు.. 2,19,290 మంది స్త్రీలు**

- భువనగిరి నియోజకవర్గంలో 2,11,362, ఆలేరులో 2,27,738 మంది ఓటర్లు
- అత్యధికంగా భువనగిరి మండలంలో 82,879
- 11,053 మంది దివ్యాంగ ఓటర్లు
- రెండు నెలల్లోనే 11,629 మంది ఓటు నమోదు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో ఓటరు తుది జాబితా విడుదలైంది. జిల్లాలో భువనగిరి, ఆలేరు రెండు నియోజకవర్గాలకు కలిపి 4,39,100 ఓటర్లు ఉన్నారు. భువనగిరి నియోజవకర్గంలో 2,11,362 మంది ఓటర్లు ఉన్నారు. 1,05,404 మంది పురుషులు, 1,05,958 మంది స్త్రీలు కలిపి మొత్తం 2,11,362 మంది ఓటర్లు ఉన్నారు. థర్డ్ జెండర్లు ఒక్కరూ కూడా లేరు. నియోజక వర్గంలో అత్యధికంగా భువనగిరి మండలంలో 82,879 ఓట్లు ఉండగా, వలిగొండలో 46,469, పోచంపల్లిలో 41,801, బీబీనగర్‌లో 40,213, మంది ఓటర్లు ఉన్నారు. నియోజక వర్గంలో 257 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

## ఆలేరులో 2,27,738 ఓటర్లు..

ఆలేరు నియోజకవర్గంలో 2,27,738 ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,14,388 మంది పురుషులు, 1,13,332మంది స్త్రీలు, 18 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. అత్యధికంగా యాదగిరిగుట్టలో 39,382మంది ఓటర్లు ఉన్నారు. ఆ తర్వాత ఆలేరులో 33,286, రాజాపేటలో 28,641, బొమ్మలరామారంలో 28,064, తుర్కపల్లిలో 26,658, గుండాలలో 24,695, ఆత్మకూరులో 24188, మోటకొండూరులో 20,263, వలిగొండలో 2,561 మంది ఓటర్లు ఉన్నారు.

## వర్గాల వారీగా ఇలా..

రెండు నియోజక వర్గాల్లో వర్గాల వారీగా ఓటర్లను పరిశీలిస్తే.. 18 నుంచి 19 సంవత్సరాల వయసు గల ఓటర్లు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 7,338, ఆలేరులో 7,077 మంది కలిపి మొత్తం 14,415 మంది ఉన్నారు. 80 ఏండ్లు పైబడిన ఓటర్లు భువనగిరి నియోజక వర్గంలో 3,208 మంది, ఆలేరు నియోజక వర్గంలో 3,870మంది కలిపి మొత్తం 7,078 మంది ఓటర్లు ఉన్నారు. దివ్యాంగులకు సంబంధించి భువనగిరి నియోజక వర్గంలో 5,346 మంది ఓటర్లు, ఆలేరులో 5,707 మంది కలిపి మొత్తం 11,053 మంది ఓటర్లు ఉన్నారు. థర్డ్ జెండర్స్ ఓటర్లు అలేరు నియోజకవర్గానికి సంబంధించి 18 మంది ఉన్నారు.

## రెండు నెలల్లో 11,629 ఓటర్లు..

రెండో ఓటరు సవరణ ముసాయిదా జాబితా ఆగస్టు 21 నుంచి రెండో ఓటరు సవరణ తుది జాబితా బుధవారం నాటికి మొత్తం 11,629 మంది ఓటర్లు పెరిగారు. వీరిలో భువవనగిరి నియోజక వర్గానికి సంబంధించి 1,663 మంది పురుషులు, 2,866 మంది స్త్రీలు కలిపి మొత్తం 4,529 మంది ఓటర్లు పెరిగారు. ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3,052 మంది పురుషులు, 4,038 మంది స్త్రీలు, 10 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 7,100 ఓటర్లు పెరిగారు. మొత్తంగా 2.65 శాతం ఓటర్లు పెరిగారు.

### 566 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు



జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారు. స్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య మధ్య పెద్దగా తేడా ఏమీ లేదు. ఆలేరు నియోజక వర్గంలో 18 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. రెండో ఓటరు సవరణ ముసాయిదాకు, తుది జాబితాకు రెండు నెలల్లో 11,629 ఓటర్లు పెరిగారు. జిల్లాలో మొబైల్ వాహనాల ద్వారా 406 ప్రాంతాల్లో ఈవీఎం, వీవీ ప్యాట్‌లో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాం. 566 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం.

– టి.వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్

### ఓటరు జాబితా వివరాలు..

| మండలం | పోలింగ్ స్టేషన్లు | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| **భువనగిరి నియోజకవర్గం** | | | | | |
| భువనగిరి | 99 | 40,720 | 42,159 | 0 | 82,879 |
| బీబీనగర్ | 46 | 20,235 | 19,978 | 0 | 40,213 |
| పోచంపల్లి | 50 | 21,035 | 20,766 | 0 | 41,801 |
| వలిగొండ | 62 | 23,414 | 23,055 | 0 | 46,469 |
| మొత్తం | 257 | 1,05,404 | 1,05,958 | 0 | 2,11,362 |
| **ఆలేరు నియోజకవర్గం** | | | | | |
| బి.రామారం | 40 | 14,107 | 13,956 | 1 | 28,064 |
| తుర్కపల్లి | 39 | 13,361 | 13,297 | 0 | 26,658 |
| రాజాపేట | 40 | 14,333 | 14,307 | 1 | 28,641 |
| యాదగిరిగుట్ట | 48 | 19,636 | 19,731 | 15 | 39,382 |
| ఆలేరు | 41 | 16,412 | 16,873 | 1 | 33,286 |
| మోటకొండూరు | 29 | 10,232 | 10,031 | 0 | 20,263 |
| గుండాల | 35 | 12,626 | 12,069 | 0 | 24,695 |
| ఆత్మకూరు(ఎం) | 34 | 12,362 | 11,826 | 0 | 24,188 |
| వలిగొండ | 03 | 1,319 | 1,242 | 0 | 2,561 |
| మొత్తం | 309 | 1,14,388 | 1,13,332 | 18 | 2,27,738 |
| జిల్లా మొత్తం | 566 | 2,19,792 | 2,19,230 | 18 | 4,39,100 |

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 4 : మండలంలోని కోరటికల్, మొరిపిరాల, కాల్వపల్లి, మోదుగుకుంట, సింగారం, పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహడ్, మోదుగుబావిగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తాసీల్దార్ ఆడెపు ఆండాలు బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, పర్నీచర్, తాగునీరు, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట పీఆర్ ఏఈ సునీత, ఆర్ఐ యాదగిరి, సర్పంచులు ఉన్నారు.

# గృహలక్ష్మి అద్భుత పథకం

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- 600 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేత
- బీబీనగర్‌లో బతుకమ్మ చీరెలు, డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ



బీబీనగర్ : మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి.

బీబీనగర్, అక్టోబర్ 4 : పేదల సొంతింటి కలను సాకారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి అద్భుత పథకమని, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఆర్‌జీ ఫంక్షన్ హాలులో 600 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, 1,567 మందికి లైసెన్స్ స్లాట్ బుకింగ్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను అందజేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత జాగ ఉన్న వారికి రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. బతుకమ్మ పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరెలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్, కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేశ్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- భూదాన్‌పోచంపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 4 : సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సాయినగర్, పెద్దరావులపల్లి, కప్రాయపల్లి, జూలూరు, పెద్దగూడెం, జగత్‌పల్లి, పిల్లాయిపల్లి, దేశ్‌ముఖి గ్రామాల్లో పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, సబ్ స్టేషన్, క్రీడా మైదానం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ఆడబిడ్డలకు సర్కార్ కానుకగా బతుకమ్మ చీరెలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవీశ్రీశైలం గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, బందారపు లక్ష్మణ్‌గౌడ్, సర్పంచులు గౌరిశోభదాసుగౌడ్, దుర్గం స్వప్నానరేశ్, మట్ట బాలమణి, యాకరి రేణుకానర్సింగ్‌రావు, మన్నె పద్మారెడ్డి, హరీశ్‌యాదవ్, నోముల ఎల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బండసోమారంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

## గ్రామాల్లో అభివృద్ధి పరుగులు

- జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి
- తుక్కాపురం, బండసోమారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, బతుకమ్మ చీరెల పంపిణీ

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 4 : బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుక్కాపురం, బండసోమారంలో జడ్పీ ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, సర్పంచులు పద్మాకృష్ణగౌడ్, పద్మామహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బొక్క కొండల్‌రెడ్డి, రాసాల మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 4 : మండలంలోని రాయగిరి జడ్పీహెచ్ఎస్‌లో వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకట్‌రెడ్డి ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం ఆరు విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు పక్కీరు కొండల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నీరుడు ఆండాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలసంఘాల చైర్మన్లు

## మదర్ డెయిరీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- పాల సంఘాల చైర్మన్లు

ఆలేరు, అక్టోబర్ 4 : మదర్ డెయిరీ సంస్థపై కాంగ్రెస్ నాయకుడు బీర్ల అయిలయ్య అసత్య ప్రచారాలు మానుకోవాలని పాల సంఘాల చైర్మన్లు హెచ్చరించారు. బుధవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన చైర్మన్లు లాభాల బాటలో నడిపించారని, ఇప్పుడు ఉన్న చైర్మన్ శ్రీకర్‌రెడ్డి సంస్థను బ్రష్టు పట్టించారాని ఇష్టారీతిలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి సహకారంతో మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు కనబడడం లేదా అని ప్రశ్నించారు. 33 సంవత్సరాలుగా పాల సంఘం చైర్మన్‌గా కొనసాగిన బీర్ల అయిలయ్య ఏ రోజున సంస్థను గట్టెక్కించేందుకు ప్రయత్నం చేయలేదన్నారు. సమావేశంలో పాల సంఘం చైర్మన్లు పసుల సతీశ్‌రెడ్డి, మైదం రంగయ్య, జూడల సురేశ్‌గౌడ్, దార సురేశ్, మధు పాల్గొన్నారు.

## పశువుల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

- సర్పంచ్ రాంప్రసాద్

ఆలేరు రూరల్, అక్టోబర్ 4 : పశువుల పెంపకంలో పాడిరైతులు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ బక్క రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపురంలో పశుగణాభావృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 60 పశువులకు గర్భకోశ చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.